ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 112 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- శనివారం - 23 - మే - 2026

## మా బ్రాండ్ ఉద్యోగాల కల్పన అయితే,
# మీ బ్రాండ్ గొడ్డలి

### రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే 600 మెగావాట్ల ప్రాజెక్టు పూర్తి

- ★మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు అంటే నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్
- ★జమ్మలమడుగులో రూ.3 వేల కోట్ల ఎస్ఏఈఎల్ సోలార్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి లోకేష్
- ★ఇది దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపమని వ్యాఖ్య
- ★బ్రాండ్ చంద్రబాబు, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని వెల్లడి



వివరాలు 2లో..

అమరావతి: ఒక ప్రాజెక్టు ప్రారంభమవ్వడమంటే కేవలం రిబ్బన్ కటింగ్ కాదని, అది దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణల కలయిక అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం మిగతా..2లో



2లో

### పాస్టర్ అభినయ్ దర్శన్ వెనుక రాజకీయ కుట్ర హోం మంత్రి అనిత

- కడప జిల్లాకు చెందిన అభినయ్ కు అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందన్న అనిత
- గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారమెత్తారని వ్యాఖ్య
- తనపై దాడి జరిగినట్టుగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారన్న అనిత

### ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

ఎవరెస్ట్ బేస్ క్యాంపు వైపు తిరిగి వస్తుండగా మృతి



2లో

మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తింపు

పయనీర్ అడ్వెంచర్స్‌కు చెందిన పర్వతారోహకులుగా వెల్లడి



## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల..

- ఏపీలో ఖాళీ అవుతున్న 4 రాజ్యసభ స్థానాలు!
- జూన్, జులై నెలల్లో ముగియనున్న 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం
- జూన్ 18న పోలింగ్.. అదే రోజున ఫలితాలు
- ఏపీలో 4 స్థానాలు కూటమి ఖాతాలోకి వెళ్లడం లాంఛనమే

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూన్, జులై నెలల్లో పదవీకాలం ముగియనున్న 10 రాష్ట్రాల్లోని మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు మిగతా..2లో

# రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి

### అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్,స్కిల్డ్, హైస్కిల్డ్‌గా కార్మికుల విభజన

- ★కార్మికుల కనీస వేతనాల పెంపు.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ★కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా వేతనాల ఖరారు
- ★కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి
- ★గల్ఫ్ కార్మికులకు సంబంధించి మంచి పాలసీతో వస్తామని వెల్లడి





హైదరాబాద్: రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించి వారు పనిచేసే గ్రామీణ/పట్టణ ప్రాంతాల ఆధారంగా వారి వేతనాలను సవరించింది. జూన్ 1 నుంచి ఈ కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. మిగతా..2లో



2లో

### తెలంగాణలో అంగన్‌వాడీ కొలువులు.. 15,982 పోస్టుల భర్తీకి సర్కార్ సన్నాహాలు

- మొత్తం ఖాళీల్లో 12,882 హెల్పర్, 3,100 టీచర్ పోస్టులు
- ఈ ఏడాదిలోనే కలెక్టర్ల ఆధ్వర్యంలో నియామక ప్రక్రియ ప్రారంభం
- త్వరలో విడుదల కానున్న నియామక మార్గదర్శకాలు



### బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా కేటీఆర్ విమర్శలు

- బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం
- ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా

హైదరాబాద్: బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని మిగతా..2లో

### పేరెంట్స్ ఐఏఎస్‌లు అయ్యాక పిల్లలకు రిజర్వేషన్ ఎందుకు.. సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



2లో

- ఐఏఎస్ అధికారుల పిల్లలకు రిజర్వేషన్లపై ప్రశ్నలు
- విద్యా, ఆర్థిక ఎదుగుదలతో సామాజిక మార్పు
- రిజర్వేషన్ల నుంచి తరం మారాలని సూచన
- క్రీమీ లేయర్ మినహాయింపులపై కోర్టు విచారణ
- ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారికి కోటాపై అసంతృప్తి

## లోక్ సభ సీట్లపై నారా లోకేష్..వర్సెస్ షర్మిల

### సమాఖ్య స్ఫూర్తిని వదిలి టీడీపీ ఇప్పుడు బీజేపీని సమర్థిస్తోందని విమర్శ

- నియోజకవర్గాల పునర్విభజనపై లోకేష్ గందరగోళం సృష్టిస్తున్నారని షర్మిల విమర్శ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించవద్దని కాంగ్రెస్ వాదన
- సీట్లు పెంచడం కాదు, పార్లమెంటులో సాపేక్ష ప్రాతినిధ్యమే కీలకమని స్పష్టీకరణ



అమరావతి: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. మిగతా..2లో

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే
# ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

### ఫార్మా సిటీని మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడి

- అమెరికా పర్యటనలో వ్యాఖ్యలు
- 16 వేల ఎకరాల భూసేకరణ పూర్తైందని వెల్లడి
- కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులూ వచ్చాయన్న మాజీ మంత్రి
- వేరే అవసరాలకు వాడితే భూములు వెనక్కి ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన మిగతా..2లో

### ప్రభుత్వ ఖజానాకు ఆర్బీఐ బూస్ట్.. రూ.3 లక్షల కోట్లకు పైగా మిగులు నిధులు?





2లో

- కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ బదిలీపై నేడు ఆర్బీఐ బోర్డు సమావేశం
- గతేడాది రికార్డును మించి రూ.3 లక్షల కోట్ల వరకు మిగులు నిధుల అంచనా
- ప్రభుత్వ ఆర్థిక లోటును అదుపులో ఉంచేందుకు ఈ మొత్తం కీలకం

## దేశం కష్టాల్లో ఉంది.. సీఎంలతో సమావేశం జరపండి

- ప్రధాని మోదీకి కమల్ హాసన్ విజ్ఞప్తి
- ఇరాన్ యుద్ధ ప్రభావంపై సీఎంలతో జాతీయ సదస్సు జరపాలని ప్రధానికి కమల్ విజ్ఞప్తి
- పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రాల వ్యాట్ తగ్గించాలని కీలక సూచన
- ఇంధన పొదుపుపై ప్రధాని మోదీ పిలుపును సమర్థించిన నటుడు
- రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాలే ముఖ్యమని వ్యాఖ్య
- ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా బాధ్యత పంచుకోవాలని పిలుపు



ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నుంచి సామాన్య ప్రజలను కాపాడేందుకు జాతీయ స్థాయిలో ఒక సమన్వయ యంత్రాంగాన్ని రూపొందించాలని నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ మిగతా..2లో

VIGNAN PATRIKA APTEL/2024/89102

విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)




## కొత్తూరు లోప్రీమియం క్రికెట్ లీగ్ 7 ప్రారంభోత్సవం.



**విడవలూరు మే 22 విజ్ఞాన్ రిపోర్టర్ కిరణ్ కుమార్...:** విడవలూరు మండలం పొన్నపూడి పెద్దపాలెం కొత్తూరు నందు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయుడు వేమిరెడ్డి అర్జున్ రెడ్డి సహకారంతో ప్రీమియర్ లీగ్ సీజన్ 7 ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి పొన్నపూడి రమన్ తేజ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిగా 30 వేల నూట పదహారులు వేమిరెడ్డి అర్జున్ రెడ్డి, రెండవ బహుమతి 20వేల116 రూపాయలు పొన్నపూడి రమన్ తేజ వ్యవహరించారు. ఈ సందర్భంగా స్పాన్సర్లు మాట్లాడుతూ మత్స్యకార యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.దీనికి సహకరిస్తున్న గ్రామ కాపులకు మరియు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల రవీంద్ర,పెద్దకాపు ఆవుల పోలయ్య, రెండో కాపు వావిలి రాజయ్య,మూడో కాపు కాటంగారి యానాదయ్య, మత్స్యకార యువత పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ చేతుల మీదుగా చెత్త వాహనానికి ప్రత్యేక పూజాలు...



**బుచ్చిరెడ్డిపాలెం మే 22 విజ్ఞాన్ రిపోర్టర్ కిరణ్ కుమార్.. :** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మలి దేవి కాలు వద్ద మున్సిపాలిటీ వెహికల్ షెడ్ నందు చెత్తను సేకరించే వాహనానికి పూజ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ చెత్తను సేకరించి ఇక్కడినుంచి డంపింగ్ యార్డ్ కు తీసుకొని పోవడానికి ట్రాక్టర్లకు ఎక్కువ సమయం పడుతున్న కారణంగా ప్రజలకు మెరుగైన సేవ చేయడానికి ఈ విషయాన్ని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఈ వాహనాన్న ఇక్కడకు పంపించడం జరిగిందని, అన్ని టాక్టర్లు సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు ఈ ఒక్క వాహనం ద్వారా తీసుకెళ్లడం జరుగుతుందని,ఈ వాహనానికి నా చేతుల మీదగా పూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ వాహనాన్ని ఇక్కడకు పంపించిన ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇనమల చినబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కొండయ్య, శానిటేషన్ మేస్త్రిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.....

## రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టుతో గ్రామాల అభివృద్ధికి కొత్త ఊపు-ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**విజ్ఞాన్ పత్రిక దుత్తలూరు ప్రతినిధి :** ఉదయగిరి మండలంలోని పుల్లాయపల్లి గ్రామంలో ఏర్పాటు కానున్న రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అభ్యంతరాలు, సందేహాలు, సూచనలను ఎమ్మెల్యే ఓర్పుతో విని సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ కరువు పనుల్లో పాల్గొంటున్న మహిళలతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని సమయంలో ఆరోగ్యం, భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా పుల్లాయపల్లి గ్రామానికి ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రోడ్లు, మౌలిక వసతులు మరియు గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డా. షేక్ మహబూబ్ వలికి 115వ జాతీయ అవార్డు...

కర్ణాటక హుబ్లీలో నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు ప్రదానం...



**మార్కాపురం మే 22 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్. షేక్ మహబూబ్ వలి గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి "నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు"ను ఈ నెల 30వ తేదీన కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నగరంలో అందుకోనున్నారు. ఇది వారి 115వ అవార్డు.గతంలో డా. మహబూబ్ వలి సామాజిక సేవలకు గాను 114 అవార్డులు, 22 గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు పొందారు.ప్రస్తుత బాధ్యతలు.వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, జాతీయ ఉపాధ్యక్షులు,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్ పర్సన్,ఐదు సంస్థలకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు.సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా, భారతీయ కిసాన్ యూనియన్ (అమర్ టికేత్), స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్, యోగదనం దానం సాహారా సమితి.రాజకీయ, సామాజిక రంగాల్లో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న డా. మహబూబ్ వలి ని పలువురు అభినందించారు.

## షేక్ నజీర్ బాషా, బి సి వై పార్టీ లో చేరిక....



**కనిగిరి మే 22 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో:** కనిగిరి నియోజకవర్గం కి చెందిన, రాజకీయ నాయకులు, షేక్ నజీర్ బాషా బీసీవై రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో, తన అనుచరులు లతో, భారీగా పార్టీ లో చేరారు. తదనంతరం మాట్లాడుతూ, కనిగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల మీద, నిత్యం పోరాడుతానని, ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా పర్యటించి, సమస్యలను గుర్తించి, పరిష్కరించే విధంగా పోరాడుతానని, పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంశన,లేకుండా కృషి చేస్తానని పార్టీ నాకు ఏ పదవి ఇచ్చినా బాధ్యతగా పని చేస్తానని రాబోయే రోజుల్లో, పార్టీని అధికారంలోకి రావటానికి కృషి చేస్తానని తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుల వారిని తన అనుచర వర్గం తో,ఘనంగా సత్కరించడం జరిగింది.

## గజిబిజిగా వార్డుల విభజన రాజకీయ పార్టీలు జోక్యం ఉందనేది ఆరోపణ

ఫొటో ప్రసంగిస్తున్న బేబి సరోజిని

(ఫొటో - ఉయ్యూరు పురపాలక సంఘం,

2 వార్డుల విభజనకు సంబంధించి వార్డుల హద్దులేకుండా

నోటీస్ బోర్డులో ఉంచిన మ్యాప్)

విభజనలో కొట్టొచ్చినట్టు కన్పిస్తున్న అశాస్త్రీయం

ఓటు ఏవార్డులో ఉందో తెలియక ప్రజలు తికమక

నోటీసు బోర్డులో అసపూర్తిగా ఉన్న మ్యాప్ ఉంచి చేతులు

దులుపుకున్న అధికారులు






**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతినిధి ఉయ్యూరు :** ఉయ్యూరు పురపాలక సంఘంలో వార్డుల విభజన ఓటర్లను గందరగోళానికి గురి చేస్తోంది. నగరపంచాయితీగా ఉండగా 20 వార్డులు కాగా పురపాలక సంఘంగా గ్రేడ్-2గా ఇటీవల రూపాంతరం చెందిన తరువాత 29 వార్డులుగా విభజించారు. అప్పటి విభజన అశాస్త్రీయంగా ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదేశాల మేర వార్డుల సంఖ్యను 32గా పెంచుతూ విభజన చేసి ఒక్కొక్క వార్డులో వెయ్యి మంది ఓటర్లు ఉండేలా రూపొందించారు. కాగా వార్డుల విభజన గజిబిజిగా ఉండి అశాస్త్రీయంగా ఉండటంతో ఏవార్డు ఎక్కడ నుండి ఎక్కడికో, తమ ఓటు ఏవార్డులోకి వెళ్ళిందో తెలియక ఓటర్లు తికమక పడుతున్నారు. వార్డుల హద్దులు తెలిసేలా డ్రాఫ్ట్ నోటీసు బోర్డుల్లో ఉంచకుండా కేవలం మ్యాప్లో వార్డుల నంబర్లు వేసి, ఉయ్యూరుకు సరిహద్దులు రాసి నోటీసుబోర్డుల్లో ఉంచారు. దీంతో నోటీసు బోర్డులో ఉన్న సమాచారం అర్థంకాక ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు. వార్డుల హద్దులు తెలియచేసేలా పత్రికల్లో ప్రచురించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా అసంపూర్తి సమాచారంతో విభజన డ్రాఫ్ట్ నోటీసు బోర్డులో ఉంచారు. వార్డుల సమాచారం కేవలం నోటీసు బోర్డులో మాత్రమే ఉంచి పూర్తి వివరాలు లేకుండా విభజన డ్రాఫ్టింగ్ పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 24లోపు లిఖిత పూర్వకంగా తెలియ చేయాలని ఓప్రకటన మాత్రం ఇవ్వడం విశేషం. ఇంత క్రితం ఓపోలింగ్ బూత్లో ఉన్న ఓటు దూరంగా ఉన్న మరో బూత్లో చేర్చడం పట్ల ఓటర్లు అభ్యంతరం తెలియ చేస్తున్నారు. ఉదాహరణకు అంబేద్కర్ నగర్, సౌభాగ్య నగర్ లో 270, 273 పోలింగ్ బూత్తులో ఉన్న కొన్ని ఓట్లు దూరంగా ఉన్న 245 బూత్లో చేర్చి అధికారులు చేతులు దులుపకోవడం పట్ల ఆయాప్రాంతాల ఓటర్లు, నాయకులు ఆగ్రహం వ్యక్తచేస్తూ పురపాలక సంఘం అధికారులకు లిఖిత పూర్వకగం గా అభ్యంతరం తెలియచేసేందుకు సిద్ధమవుతున్నారు. మిగిలిన బూత్లలో ఇదే విధంగా ఉండటంతో ఓటర్లు అభ్యంతరం తెలుపుతున్నారు. కొన్ని మున్సిపాలిటీల్లో వార్డు ల విభజన, హద్దుల పూర్తి వివరాలు తెలియచేస్తూ అక్కడి అధికారులు పత్రికా ప్రకటన చేయగా ఉయ్యూరులో అలా చేయల్సిన అవసరం లేదని కమిషనర్ పేర్కొనడం విశేషం. పురపాలక సంఘం గత పాలక వర్గం ముగిసే సమయంలో వైసీపీ నుంచి అధికార పార్టీలోకి వచ్చిన ప్రజాప్రతినిధి అధికారులపై ఒత్తిడి తెచ్చి తన ఇష్టం వచ్చినట్టు విభజన చేయించుకున్నారని, అదే విధంగా 29 నుండి 32కు పెరిగిన విభజన కూడా వారి కనుసన్నల్లో జరిగిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి మున్సిపల్ అధికారులు స్పందించి వార్డుల విభజనకు సంబధించి పూర్తి సమాచారం తెలియ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు.

అభ్యంతరాలు రాలేదు కమిషనర్ బోస్

వార్డుల విభజన గజిబిజిగా జరగలేదు అంతా నిబంధనల మేర జరిగింది. వార్డు హద్దుల సమాచారం నోటీసు బోర్డుల్లో ఉంచాము. విభజనకు సంబంధించి ఇప్పటిరకు అభ్యంతరాలు లిఖిత పూర్వకంగా అందలేదు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన,రోడ్ సేఫ్టీ,ఈవ్ టీజింగ్,మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కారంపూడి సర్కిల్ సిఐ శ్రీ పి.శరత్ బాబు గారు.

పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు



**విజ్ఞాన్ దినపత్రిక,మణికుమార్ పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం. :** కారంపూడిపద్మావతీశ్రీనివాస కళ్యాణ మండపం నందు ఈ రోజు సచివాలయ మహిళా కానిస్టేబుల్స్,స్థానిక మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూలి ... గ్రామాలలో శాంతియుత వాతావరణాన్ని కాపాడటమే లక్ష్యంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అందువలన ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని యువత ప్రవర్తన, నడవడిక తదితర అంశాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని,ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు తెలిపారు.వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని వారు గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర ప్రవృత్తి వైపు మళ్లి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. మీ పరిసరాలలో గంజాయి మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీసు వారికి కానీ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని తెలియజేయాలని తెలిపారు. " రోడ్డు భద్రత అందరి బాధ్యత -- నియమాలు పాటిద్దాం,ప్రాణాలు కాపాడుకుందాం " .. రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తూ.. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది. ఓవర్ స్పీడ్, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వచ్చే ప్రమాదాలు గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా మైనర్లు ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయరాదని పిల్లలపై ఉన్న మమకారంతో ఎవరు వాహనాలను ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. గౌరవమే మన సంస్కృతి - వేధింపులు కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలికల మరియు మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ మహిళల మరియు బాలికల భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ యొక్క వినియోగం గురించి తెలియజేశారు. శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థులకు,మహిళలకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు మరియు కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. బాలికలపై నేరాలు, వాటి నివారణ, సంభవించిన పక్షంలో స్పందించాల్సిన తక్షణ చర్యలు, "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" వంటి కీలక అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించిన అంశాలు తెలియజేశారు. మహిళలు,బాలికలు, విద్యార్థినులు సొంతంగా తమ భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపద సమయాల్లో పోలీస్ వారి సహాయం పొందటానికి 112 నెంబర్ లేదా 1098 చైల్డ్ హెల్ప్లైన్ కు కాల్ చేసే విధంగా గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు.మహిళ కానిస్టేబుళ్లతో కూడిన శక్తి బృందాల సేవలు గురించి వివరించారు. శక్తి యాప్ ఉపయోగం గురించి సచివాలయం మహిళా కానిస్టేబుల్స్ గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడి సర్కిల్ సిఐ పి.శరత్ బాబు గారితో పాటు కారంపూడి మండల పీఎూ శ్రీనివాసరెడ్డి గారు, కారంపూడి స్టేషన్ ఇన్చార్జి ఎస్ఐ జు.ఎ. నాగార్జున గారు, మాచర్ల టౌన్ మహిళా ఎస్సై కే.స్వర్ణ లత గారు, సచివాలయ మహిళా కానిస్టేబుల్స్, మహిళలు (100మంది)మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే అభివృద్ధి జరుగుతోంది

- వెంకటగిరి ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామకృష్ణ





**సైదాపురం,విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ , మే 22 :** సంక్షేమం తో పాటు అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సి ఎం గా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి జరుగుతావుందని వెంకటగిరి ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. తుమ్మలతలుపూరు గ్రామ మాజీ సర్పంచ్ పెనుశిల నరసింహా స్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్ పెమ్మసాని సుగుణమ్మ ,పెమ్మసాని దిలీప్ నాయుడు,భాస్కర్ నాయుడులు ఆధ్వర్యం లో గజమాల కేరళ బ్యాండ్ తో ఘన స్వాగతం పలికారు.అంతకముందు తుమ్మల తలుపూరు గ్రామం హనుమాన్ జంక్షన్ క్రాస్ రోడ్డు నుండి బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సైదాపురం మండలం లోని తుమ్మల తలుపూరు గ్రామం లో శుక్రవారం సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం లో బాగంగా గ్రామం లో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ను, సిమెంట్ రోడ్లు ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేగపూడి - సైదాపురం డబుల్ రోడ్డు నిధులు ఎంత వరకు వస్తుందో అంతవరకు వేయమని ఆర్ అండ్ బి అధికారులకు చెప్పానని మిగతా రోడ్డుకు 7 కోట్లు దాకా అవసరమని చెప్పారని అది కూడా మంజూరు చేయించి త్వరగా పూర్తి చేయిస్తానని చెప్పారు. తుమ్మల తలుపూరు రోడ్డు నుండి చెర్లోపల్లి దుగ్గుంట మార్గం లో వెంకటగిరి నియోజకవర్గం ప్రాంతం వరకు



1కోటి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరుకు పంపి ఉన్నామని ఆయన చెప్పారు. తుమ్మల తలుపూరు లో బ్రహ్మాండంగా ఓవర్ హెడ్ ట్యాంకు ను సిమెంట్ రోడ్లను ప్రారంభించుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలనుండి వివిధ భూ సమస్యలు పింఛన్ ,కొత్త ఇంటి నిర్మాణాలు కోసం లబ్ధిదారులు అందించిన వినతులను ఆయన ప్రజా దర్బార్ లో స్వీకరించి పరిష్కారం కు ఆదేశించారు.సైదాపురం మండలం లో139కోట్లు తో రెండేళ్ళ కాలం లో అభివృద్ధి పనులు చేశామని, ఒక్క తుమ్మల తలుపూరు కే 6 కోట్ల 54 లక్షలు అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆరోగ్య శ్రీ కి వీలు కానీ వారు ఆపరేషన్ ఖర్చులు ప్రభుత్వం ద్వారా సి ఎం రిలీఫ్ ఫండ్ కోసం తన ఆఫీసుకు వచ్చి పెట్టుకుంటే అందరికీ ముఖ్య మంత్రి పెద్ద మనసుతో మంజూరు చేస్తున్నారన్నారు. ఈ గ్రామం లోకూడా ఆరు మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 6 లక్షల 80 వేలు రూపాయలు అందించామన్నారు. ప్రభుత్వం దృష్టికి వచ్చిన ప్రతి పనిని చేస్తా ఉన్నామన్నారు. ప్రజల సమస్యలను తీర్చడానికి ముఖ్యమంత్రి సోమవారం పి జి ఆర్ ఎస్ ను శుక్రవారం ప్రజా దర్బార్ ను పెట్టి ప్రజల్లోకి తాము వెళ్ళి వచ్చిన ప్రతి సమస్య కు 24 గంటల్లో సమస్య పరిష్కారం కు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. గత ఐదేళ్ళ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సమస్యలు పరిష్కారం చేస్తూ అభివృద్ధి సంక్షేమం ను చేస్తూ ముందుకు పోతా ఉన్నామన్నారు.గత ప్రభుత్వం లో బటన్ నొక్కడం తప్ప రాష్ట్ర అభివృద్ధి లో కుంటు పడేలా జగన్మోహన్ రెడ్డి పాలన చేశారన్నారు. ఈ సందర్భంగా పేదలకు స్వంత దానం చేస్తున్న పుణ్యాత్మురాలు పెమ్మసాని సుగుణమ్మ చెల్లి అని ఆమె ను ఎం ఎల్ ఏ కొనియాడారు. ఈ సందర్భంగా డి సి సి బి చైర్మెన్ గంగోటి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామకృష్ణ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అని ఆయన సేవ చేయటం కోసం అపర భగీరథుడు గా పని చేస్తున్నారన్నారు.తన మిత్రుడు ఒక్కడే సి ఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు తీసుకుని వెళ్ళి పని చేసుకుని వచ్చే వరకు పనిలో విస్మరించరని ఆయన గుర్తు చేశారు.ఈసందర్భంగా ఆ గ్రామ నాయకురాలు పెమ్మసాని సుగుణమ్మ మాట్లాడుతూ తుమ్మలతలుపూరు రోడ్డులో నుండి దుగ్గుంట రాపూరు రోడ్డు వరకు బిటి రోడ్డు కావాలని ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకు వెళ్ళారు.అనంతరం ఎం ఎల్ ఏ వి ఓ ఏ లకు ప్రభుత్వం పంపిన సెల్ ఫోన్ లను ఎం ఎల్ ఏ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మండలపార్టీ అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు, సొసైటీ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు, నాయకులు దర్శి వెంకటేశ్వర్లు, తొండపు విజయ శంకర్ నాయుడు, మేడికొండ రమణయ్య నాయుడు, దశయ్య నాయుడు, సోమినేని చంద్రశేఖర్ నాయుడు, ఎం పి డి ఓ రామ్మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ ఉద్యోగ మేళా.. 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ నియామక పత్రాలు అందించనున్న మోదీ!

'రోజ్గార్ మేళా'లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ మే 23న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా కొత్తగా ఎంపికైన 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి సిద్ధమైంది. 'రోజ్గార్ మేళా'లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ( చ్మితీవఅంతీు వీశీఅఱ) మే 23న దేశవ్యాప్తంగా కొత్తగా ఎంపికైన 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ప్రధాని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.




ఇప్పటి వరకు 12 లక్షల నియామక పత్రాలు

ఉద్యోగాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 'రోజ్గార్ మేళా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతకు వేగంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన 18 రోజ్గార్ మేళాల ద్వారా సుమారు 12 లక్షల నియామక పత్రాలు పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇప్పుడు నిర్వహించనున్న 19వ రోజ్గార్ మేళా దేశంలోని 47 ప్రాంతాల్లో ఒకేసారి జరగనుంది. ఇందులో ఎంపికైన అభ్యర్థులు భారతదేశం నలుమూలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. కొత్తగా నియమితులవుతున్న యువత కేంద్ర ప్రభుత్వంలోని పలు కీలక శాఖల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. వీటిలో రైల్వే మంత్రిత్వ శాఖ, హోంమంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆర్థిక సేవల శాఖ, ఉన్నత విద్య వంటి శాఖల్లో నియామకాలు జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ రోజ్గార్ మేళా మరో పెద్ద అవకాశంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు.


Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,